# శ్రీరామానుజనగర్ కాలనీలో స్నేహ ఫ్రెష్ చికెన్ సెంటర్ ఘనంగా ప్రారంభోత్సవం



మునగనూరు , జనవరి ,26 , నగర నిజం :మునుగనూరు గ్రామ పరధి లోని శ్రీరామానుజనగర్ కాలనీ వీధి నెంబర్ 15 చౌరస్తాలో స్నేహ ఫ్రెష్ చికెన్ సెంటర్ నేడు ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్ ప్రకటించినట్లు ప్రొప్రైటర్ యానాల జలంధర్ రెడ్డి తెలిపారు. ఒక కేజీ చికెన్ కొనుగోలు చేసిన వారికి 4కోడిగుడ్లు పూర్తిగా ఉచితంగా ఇవ్వబడునని పేర్కొన్నారు. ఈ సువర్ణావకాశాన్ని కాలనీవాసులు గ్రామస్తులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ వ్యాపారాన్ని ప్రోత్సహించి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాలనీ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోల్డెన్ మెన్ ఆఫ్ తెలంగాణ ఓపెన్ బాడీ బిల్డింగ్ అండ్ మెన్స్ ఫిజిక్ చాంపియన్షిప్ 2026 విజేత- అమర్ రాయ్







హైదరాబాద్ ,జనవరి ,26, నగర నిజం:ప్రతిష్టాత్మకమైన "గోల్డెన్ మెన్ ఆఫ్ తెలంగాణ ఓపెన్ బాడీ బిల్డింగ్ అండ్ మెన్స్ ఫిజిక్ చాంపియన్షిప్ 2026 హైదరాబాదులోని ముసారంగాబాద్ అత్యంత వైభవంగా జరిగింది. ఈ పోటీలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బాడీ బిల్డర్లు ఉత్సాహంగా పాల్గొని తమ కండర సౌష్టవాన్ని ప్రదర్శించారు.పోటీలను వీక్షించేందుకు భారీ సంఖ్యలో క్రీడాభిమానులు తరలివచ్చారు. వివిధ విభాగాల్లో హోరాహోరీగా సాగిన ఈ పోటీలో క్రీడాకారులు తమ అద్భుతమైన శారీరక దారుఢ్యాన్ని ప్రదర్శించి న్యాయనిర్ణేతలను, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ముఖ్యంగా, వేదికపై నంబర్ 61 ధరించిన క్రీడాకారుడు తన అత్యుత్తమ ప్రదర్శనతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రథమ బహుమతిని అందుకున్నాడు.ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు క్రీడాకారులను అభినందిస్తూ, బాడీ బిల్డింగ్ క్రీడకు మరింత ఆదరణ పెరగాలని ఆకాంక్షించారు. విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులను అందజేశారు. ఈ చాంపియన్షిప్ యువతలో శారీరక దృఢత్వం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల ఆసక్తిని పెంచేందుకు దోహదపడిందని అతిథులు తెలిపారు.

# ఘనంగా విశ్వలింగాయత్ ట్రస్ట్ ముద్రించిన బసవ డైరీ, క్యాలెండర్ 2026 ఆవిష్కరణ





మలక్ పేట్,జనవరి ,26, (నగర నిజం) : విశ్వలింగాయత్ ట్రస్ట్ రూపొందించినబసవ డైరీ 2026, ప్రగతిశీల వీరశైవ సేవ సమాజం క్యాలెండర్ ఆవిష్కరణ మలక్ పేట్ లోని డి మార్ట్ పక్కనగల శుభకరీ ఫంక్షన్ హాల్ రెండవ ఫ్లోర్లో శనివారం నాడు విశ్వలింగాయత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన బి.బి పాటిల్ మాజీ పార్లమెంట్ సభ్యులు చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనని ఆహ్వానించిన ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. 17 సంవత్సరాల నుండి ఈ విధంగా బసవ డైరీ క్యాలెండర్ ఆవిష్కరించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పసారం శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు. ఈ విధంగానే ఇంకా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం అధ్యక్షులు పసారం శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి విచ్చేసిన ముఖ్య అతిథులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 17 ఏళ్ల నుండి నిర్విరామంగా డైరీ క్యాలెండర్ ఆవిష్కరించడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని అన్ని వీరశైవ లింగాయత్, జంగమ సమాజాల అభినందనలతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని, విశ్వ లింగాయత్ ట్రస్ట్ ముదిరించిన బసవ డైరీ చూడడానికే కాకుండా అందులో ప్రతి పేజీలో బసవ వచనాలతో పాటు శివశరణ ఫోటోలు వారి జయంతి తేదీలు దానితోపాటు మన సమాజంలో కావలసిన వివిధ రంగాలలోని ఫోన్ నెంబర్లు అందులో ఉండడం అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుంది. ఈ బసవ డైరీ మన తెలుగు రాష్ట్రాల్లోనే కాక కర్ణాటక తమిళనాడులో కూడా ఎన్నో మన్ననలు పొందినది. ఈ సభకు వాలి బసవరాజు, బండపల్లి శివశర్మ సభ అధ్యక్షత వహించడం జరిగినది. పూజ్య శ్రీ విశ్వనాథం స్వామి, పురాణం నాగయ్య స్వామి, శ్రీధర్ పంతులు వేదమంత్రాలతో డైరీ, ప్రగతిశీల వీరశైవసేవ సమాజం క్యాలెండర్ ఆవిష్కరణ ముఖ్య అతిథుల చే ఘనంగా జరిగినది. పూజ్యశ్రీ గురుజి సిద్ధిప్రజ నందు స్వామి, జంగమ మహేశ్వరులు బసవేశ్వర చిత్రపటానికి పూజను నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బీవీ పటేల్, తెలంగాణ వీర శైవ లింగాయత్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ మాదాపూర్ వీర మల్లేష్, రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్, సంకటాల సోమేశ్వర్, రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్, రిటైర్డ్ తహసిల్దార్ వై.శివప్రసాద్, ప్రసాది మధు శేఖర్, కొంక రాజేశ్వర్, ఇప్పపల్లి నరసింహులు, సింగిరి కేరి సతీష్, సూర్యాపేట ఉమామహేశ్వర్, ఆలూరి ఈశ్వర్ ప్రసాద్, కంది మల్లికార్జున్, చెల్మెడ బసవరాజు, విజయ్ రాం, ప్రశాంతి హిల్ కాలనీ అసోసియేషన్ బడంగ్పేట్ కోశాధికారి పురాణం భద్ర లింగం, సిద్దు, అక్కమహాదేవి సేవా సమాజం నాగోల్ అన్నపూర్ణ, పల్లె వీరమని బద్రి రేణుక, జంగమ సమాజ విభూతి నాగభూషణం, ఆకారం నాగభూషణం, ఎల్. శంకర్, ఎల్ఐసి సంగప్ప, కట్టెల వీరేశం, కోటేడి వీరేందర్, కర్మంఘాట్ పంచాంక్షారీ, ఆర్వి ఎల్.ఎల్.బి.ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కడ్తాల్ అనిల్ కుమార్, సంతోష్ అడ్వకేట్, శివకుమార్, రాజలింగం స్వామి మలక్పేట్ సమాజం అధ్యక్షులు దుగ్గ జగదీశ్వర్, శక్తి విజయ్ కుమార్, రమేష్, మరాఠీ శివకుమార్, కూకట్పల్లి సమాజం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు కాప్రా సమాజం శ్రీ రామంతపూర్ సమాజం వారు మీర్పేట్ సమాజం ముషీరాబాద్ సమాజం జగద్గిరిగుట్ట సమాజం కర్మాన్ఘాట్ సమాజం నాగోల్ సమాజం వారు తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ సమాజాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగినది. విశ్వ ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు ప్రకాష్, దీపక్, కడియాల ఆనంద్, బెత్తాల శ్రీనివాస్, చింతల మల్లేశం, మలక్పేట్ శంకరన్న, పసారం బస్వదేవాన్ ఈ కార్యక్రమంలో విశ్వ లింగయ్య ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి అశ్కుల నవీన్ మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విచ్చేసిన మమ్ములను ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రగతి శీల సేవ సమాజం అల్విన్ కాలనీ నూతన కార్యవర్గం సంకటాలా సోమేశ్వర్, విజయ్ లింగం, జగదీశ్వర్, చింది బద్రీనాథ్ కి సన్మానం చేయడం జరిగిందని పేర్కొన్నారు.






# గణతంత్ర దినోత్సవం సందర్భంగా సరిగమప అకాడమీలో సాంస్కృతిక వేడుకలు








హిమాయత్ నగర్, 27, జనవరి (నగర నిజం) :మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హిమాయత్ నగర్ లోని సరిగమప అకాడమీలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను మనం ఫౌండేషన్ ఫౌండర్ చక్రవర్తి అడ్వకెట్ పర్యవేక్షించారు.ఓం డాన్స్ స్టూడియో ఫౌండర్ పల్లవి భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో మాస్టర్ శంకర్ నేతృత్వంలో డాన్స్ స్టూడియో విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ప్రేక్షకులను ఆకట్టుకునేలా ప్రదర్శించిన నృత్యాలతో వేడుకలకు ప్రత్యేక శోభ చేకూరింది.ఈ కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన వై మేధానష్ రెడ్డి, అక్షర, ప్రవస్తి, మహాన్య, శ్రీనిధి, మోక్షిత్, విహాన్ రామ్, సృష్టిక, కైరా, రిధి, రియానిష్, రికీ, రియాన్ డాన్స్ విద్యార్థులకు నాట్య మయూరి జాతీయ అవార్డులు అందజేశారు. సాంస్కృతిక కళలకు ప్రోత్సాహం అందించే ఇలాంటి కార్యక్రమాలు యువతలో దేశభక్తిని పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు.





# తెలంగాణ క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి నూతన రాష్ట్ర కమిటీ నియామకం



హైదరాబాద్, 26, జనవరి (నగర నిజం) :తెలంగాణ క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేడి సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నూతన రాష్ట్ర కమిటీ సభ్యుల నియామకం పూర్తయ్యింది. ఈ ప్రక్రియలో జీ నర్సింగ్ రావును రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జీ నర్సింగ్ రావు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలంతా శాంతియుతంగా జీవించాలని పిలుపునిచ్చారు. ప్రభువు దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. సమితి నుంచి తనకు లభించిన ఈ గుర్తింపుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.నూతనంగా నియమితులైన రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ విధంగా ఉన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుధీర్ ఎస్ ఎలైజ, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆనంద్, రాష్ట్ర ఖజానాదారుగా కె. అరుణ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఆర్.జె. మహేష్, రాష్ట్ర యువజన విభాగ బాధ్యతదారుగా మేడి సాయి కుమార్, రాష్ట్ర రెండవ ఉపాధ్యక్షుడిగా రాజు, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శిగా వివేక్, రాష్ట్ర పరిపాలనా విభాగ బాధ్యతదారుగా మోసెస్, రెండవ రాష్ట్ర ఖజానాదారుగా థామస్ నియమితులయ్యారు.సమితి లక్ష్యాల సాధనకు నూతన కమిటీ సమిష్టిగా కృషి చేస్తుందని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ







ఇంద్రా నగర్ ఎక్స్ రోడ్ నార్త్ లాలగూడ, అడ్డగుట్ట డివిజన్, సికింద్రాబాద్ నియోజకవర్గం, 26, జనవరి (నగర నిజం) :ఇంద్రా నగర్ ఎక్స్ రోడ్ నార్త్ లాలగూడ పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాణి ప్రసన్న లక్ష్మి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్య విలువలు, రాజ్యాంగ ప్రాముఖ్యతపై ఆమె ప్రసంగిస్తూ ప్రజల్లో దేశభక్తి భావాలను పెంపొందించారు.ఈ వేడుకల్లో లింగాణి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, పొన్నాల రాజు, అమర్ బన్సోడే, తల్వార్ మహేందర్, ప్రవీణ్, ఆరిఫ్, శివ, శారద, కనకమ్మ, సంధ్య, వరలక్ష్మి, నర్సమ్మ, సంగుంధ, లక్ష్మి, జయ పాల్గొన్నారు. కాలనీ పెద్దలు, బస్తీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విద్యార్థుల దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలాపనతో పరిసర ప్రాంతం ఉత్సాహంతో మార్మోగింది. గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ ఐక్యతతో జరుపుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు.

# శేషపహాడ్ కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





శేషపహాడ్, 26, జనవరి (నగర నిజం) :నార్త్ లాలాగూడ పరిధిలోని శేషపహాడ్ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గోనె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతం ఆలపించి దేశభక్తి భావాలను చాటుకున్నారు.ఈ వేడుకల్లో గోనె రాజయ్య, పరమ్ జ్యోతి, వి. పోచయ్య, బండ యాదగిరి, ఆర్. శ్రీనివాస్, యాదగిరి, బిందు, అక్షయ, నదీమ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీ పెద్దలు పాల్గొని గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. భారత రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనం గురించి వివరించారు.కాలనీ పిల్లలు దేశభక్తి గీతాలు ఆలపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కొందరు చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలపై ప్రసంగాలు చేసి అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా దేశ ఐక్యత, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మొత్తం కాలనీలో పండుగ వాతావరణాన్ని తీసుకురావడంతో పాటు, చిన్నారుల్లో దేశభక్తి భావాలను మరింత బలపరిచిందని స్థానికులు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణ







- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దేశభక్తి ఉట్టిపడిన చిన్నారుల నృత్యాలు
- చిన్న చేతుల్లో త్రివర్ణం... చిన్న అడుగుల్లో భారత భావం!
- లక్ష్మీ సరస్వతీ విద్యాలయంలో గణతంత్ర వేడుకల్లో హృదయాలను కదిలించిన చిన్నారుల నృత్యాలు
- ఈ రోజు చిన్నారుల అడుగుల్లో మన రేపటి భారతం నడిచింది.
- చిన్న వయసులోనే పెద్ద సందేశం చెప్పిన నృత్యాలు ఇదే నిజమైన విద్య.
- "చదువు పుస్తకాల్లో ఉంటే, విలువలు నృత్యాల్లో కనిపించాయి.
- "కులమతాలకతీతంగా జీవించాలి అనే పాఠాన్ని చిన్నారులు వేదికపై నేర్పారు.
- "ఈ డ్యాన్సులు కళ్లకు కాదు... హృదయాలకు పండుగ.
- జెండా వందనం నుంచి జాతీయ భావం వరకూ చిన్న వయసులోనే మనమంతా ఒక్కటే" అని చెప్పిన ముత్యాలాంటిలి అడుగులు



వలిగొండ,నర్సాపురం, 26, జనవరి (నగర నిజం) :గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సాపురంలోని లక్ష్మీ సరస్వతీ విద్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించిన వేడుకలు అందరి దృష్టిని ఆకర్షించాయి. పాఠశాల ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో ముందుగా జాతీయ పతాక వందనం జరిగింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చాయి.చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అతి చిన్న వయసులోనే జాతీయ భావన, మానవీయ విలువలు, సామరస్య జీవనం వంటి అంశాలను నృత్య రూపంలో చూపించడం విశేషంగా నిలిచింది. ఆ చిన్న అడుగుల్లో భారతదేశం దర్శనమిచ్చినట్టు అనిపించగా, వారి చిరునవ్వుల్లో దేశ భవిష్యత్తు ప్రతిబింబించినట్టు కనిపించింది.హిందువులు ఎలా ఉండాలి, మన జీవన విధానం ఎలా ఉండాలి, కుల మత భేదాలు లేకుండా అందరూ ఒకటే అనే భావనను చిన్నారులు తమ నృత్యాల ద్వారా ముత్యాల్లా పేర్చారు. ఈ నృత్యాలు కేవలం ప్రదర్శనలుగా కాకుండా సమాజానికి మార్గదర్శకమైన జీవన పాఠాలుగా నిలిచాయి.పిల్లల ప్రదర్శనలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరయ్యారు. తమ పిల్లలను ఉత్సాహపరిచిన తీరుతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో నిండిపోయింది. చిన్నారుల నృత్యాలను చూస్తూ తల్లిదండ్రుల కళ్లలో ఆనందం, గర్వం, భావోద్వేగం స్పష్టంగా కనిపించింది. కొన్ని నృత్యాలు హృదయాలను కదిలించినట్టుగా అనిపించాయి.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు మానసిక ప్రశాంతత, సాంస్కృతిక విలువలు అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రుల సహకారం ఉంటేనే పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి భావనను బలపరుస్తాయని అభిప్రాయపడ్డారు.మొత్తంగా లక్ష్మీ సరస్వతీ విద్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు చిన్నారుల నృత్యాల ద్వారా దేశభక్తి సందేశాన్ని చాటుతూ ఆదర్శంగా నిలిచాయి.





# 77వ గణతంత్ర దినోత్సవ ఘనంగా వేడుకలు

## సర్పంచ్ మల్లెపల్లి సరిత జగన్మోహన్ రెడ్డి



నగరనిజం,జనవరి ,26 ,నాగర్ కర్నూల్ జిల్లా ,కోడేరు మండలం: నాగులపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు,ఈ వేడుకల్లో గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ మల్లెపల్లి సరిత జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ల, పంచాయతీ సెక్రెటరీ నరసింహ యాదవ్, పంచాయతీ కార్యాలయంలో బేడ బుడగ జంగం కమ్యూనిటీకి చెందిన దుద్దుకురి గోపాల్ గ్రూప్ 3 ఉద్యోగానికి ఎంపికయ్యారు ఈ సందర్భంగా శాలువా జప్పి ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలలో మువ్వన్నెల జెండా ఎగురవేసి వందన సమర్పించారు, స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ హాజరై జెండావిష్కరణ గావించి,గణతంత్ర దినోత్సవ సందేశాన్ని పిల్లలకు వినిపించారు, రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు,అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు సర్పంచ్ అందజేశారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు, ఉప సర్పంచ్ సంగటి సాయిలీల రామకృష్ణ, వార్డ్ మెంబర్లు దూపం అంజనేయులు, డీలర్ శివ, వీరపాగ శివకుమార్, చెలిమిండ్ల శీను, దుద్దుకురి నరేష్, వెంకట్ రాములు, రమేష్, విద్యార్థిని విద్యార్థులు ప్రజా ప్రతినిధులు చిన్న భీమయ్య, గొడుగు రాములు, దూపం శ్రీనివాసులు, సిరిగిరి కృష్ణ, గగనం రాజు, సిరిగిరి మాసయ్య, సాకలి శేఖర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాగులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు ఘనంగా సన్మానం

## సర్పంచ్ మల్లెపల్లి సరిత జగన్మోహన్ రెడ్డి, 3వ వార్డు మెంబర్ దూపం అంజనేయులు



నగరనిజం,జనవరి ,26, నాగర్ కర్నూల్ జిల్లా, కోడేరు మండలం: నాగులపల్లి గ్రామపంచాయతీ బేడ బుడగ జంగం కమిటీ హాల్ లో నాగులపల్లి గ్రామపంచాయతీ 3వ వార్డు మెంబర్ దూపం అంజనేయులు ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ మల్లెపల్లి సరిత జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సంకటి సాయిలీల, వార్డు మెంబర్లకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. బేడ బుడగ జంగం కమ్యూనిటీకి చెందిన దుద్దుకురి గోపాల్ గ్రూప్ 3 ఉద్యోగానికి ఎంపికయ్యారు ఈ సందర్భంగా శాలువా జప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగన్మోహన్ రెడ్డి, ఆవనమూర్తి చారి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగలపల్లి గ్రామ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధే మ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటుందని గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిన్న భీమయ్య, మిద్దెల కృష్ణ, డీలర్ శివుడు, రామకృష్ణ, రవి, దుద్దుకురి ఈశ్వరయ్య, దూపం శ్రీనివాసులు, సిరిగిరి కృష్ణ, సిరిగిరి మాసయ్య, చాపల మంతయ్య, మోతే రామస్వామి, గగన మహేష్, దుదుకురి నరేష్, గగనం రాజు, చెలిమండ్ల శీను, దూపం మంజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

## హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు









హైదరాబాద్, 26, జనవరి (నగర నిజం) :77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జెండా వందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా రాజ్యాంగ విలువల ప్రాముఖ్యత, దేశభక్తి భావనలపై ప్రసంగాలు నిర్వహించగా, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనే సందేశాన్ని అందించారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం దేశాభివృద్ధికి ఐక్యత అవసరమని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా కొనసాగింది.

# హక్కులతో పాటు బాధ్యతలు ముఖ్యం

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు

**దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే: విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య**

**విజ్ఞాన్ యూనివర్సిటీలో వైభవంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**





దేశ్‌ముఖి ,26, జనవరి (నగర నిజం) :గణతంత్రం అంటే కేవలం హక్కులే కాదని, ప్రతి పౌరుడికి బాధ్యత కూడా ఉంటుందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. విజ్ఞాన్స్ కళాతోరణం ప్రాంగణంలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. కార్యక్రమంలో ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు మాట్లాడుతూ.. మన దేశంలో వివిధ భాషలు, రాష్ట్రాలు ఉన్నప్పటికీ దేశం విషయంలో మాత్రం అందరం ఒక్కటేనని అన్నారు. నగరం, గ్రామం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని సూచించారు. విజ్ఞాన్ పూర్వ విద్యార్థులు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందుతున్నారని గుర్తు చేస్తూ, విద్యార్థులు కూడా అదే బాటలో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులుగా వర్సిటీ కల్పించే ఉన్నత అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమను తాము నిరూపించుకోలని పేర్కొన్నారు. పట్టుదల ఉంటే ఎవరైనా గొప్ప స్థాయికి చేరుకోవచ్చని స్పష్టం చేశారు.అనంతరం విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్ డాక్టర్ పూనం మాలకొండయ్య మాట్లాడుతూ.. 1930లో జరిగిన పూర్ణ స్వరాజ్య ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధులందరికీ ఘన నివాళులు అర్పించారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఎదిగిందని, ఇది ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారు అంకితభావంతో చదివి దేశ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కులం, మతం, భాష, ప్రాంతాల పేరుతో దేశాన్ని విభజించే శక్తులకు లోనుకాకూడదని, భిన్నత్వంలో ఏకత్వమే మన బలమని స్పష్టం చేశారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విస్తరించిన ఈ సువిశాల దేశాన్ని ఒక శక్తివంతమైన దేశంగా మార్చాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.దేశభక్తి భావనతో ఉప్పొంగిన వర్సిటీ ప్రాంగణంగణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వర్సిటీ ప్రాంగణం దేశభక్తి భావనతో ఉప్పొంగిపోయింది. విజ్ఞాన్ కళాతోరణం నుంచి నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతీయ జెండాలు చేతబట్టి విద్యార్థులు నినాదాలతో ముందుకు సాగగా, అనంతరం జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలాపన ఘనంగా జరిగాయి. విద్యార్థులు నిర్వహించిన గౌరవ వందనం (మార్చ్ పాస్ట్) క్రమశిక్షణకు నిదర్శనంగా నిలిచింది. దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటిక జాతీయ సమైక్యతను చాటిచెప్పాయి. ఎన్‌సీసీ విద్యార్థుల డ్రిల్ ఆకట్టుకోగా, వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బాణసంచా వేడుకలు ఉత్సవానికి మరింత శోభను చేకూర్చగా, చివరిగా మిఠాయిల పంపిణీతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి. వేడుకల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు, వర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







# నాగోల్ ఇన్స్పెక్టర్‌కు గణతంత్ర దినోత్సవ ప్రశంసా పత్రం



నాగోల్, 26, జనవరి (నగర నిజం) :గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీకి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది.ప్రజా భద్రత పరిరక్షణ, చట్టసువ్యవస్థల అమలు, నేర నియంత్రణలో చూపిన చురుకుదనం కారణంగా ఈ గౌరవం లభించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ మాట్లాడుతూ, ప్రజల సహకారంతోనే విధులను మరింత సమర్థంగా నిర్వహించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కొత్తపేట మోహన్‌నగర్‌లో ఘనంగా నిర్వహణ






కొత్తపేట ,మోహన్ నగర్, 26, జనవరి (నగర నిజం) :77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మోహన్ నగర్ లోని ఎంపీపీ పాఠశాల ఆవరణలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ ఎన్ పవన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సందేశం అందించారు. రాజ్యాంగ విలువలు ప్రతి పౌరుడు ఆచరించాలని ఆయన సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే ఆంజనేయులు విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. సంక్షేమ సంఘం అధ్యక్షులు గజేంద్ర సింగ్, బరోడా బ్యాంక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శైలేంద్ర, న్యాయవాది రాము, మేకల సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు యశ్పాల్ గౌడ్ ఈ వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు.శృంగేరి కాలనీ మాజీ అధ్యక్షులు కన్నయ్య, ఎస్ఎంసి మాజీ అధ్యక్షులు సుక్కయ్య, న్యాయవాది అరుణ, పాఠశాల ఉపాధ్యాయులు సునీత, అరుణ జ్యోతి, సంధ్య, అంజనా దేవి, శైలజ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించడంతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ఘనంగా నిర్వహించిన శ్లోకా పాఠశాల









హయత్ నగర్, 26, జనవరి (నగర నిజం) :హయత్ నగర్ పరిధిలోని శ్లోకా పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బిట్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ బిట్ల.శైలజా రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్.సరోజ పాల్గొన్నారు.కార్యక్రమం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తిని చాటే నృత్యాలు, పాటలు, ప్రసంగాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగాలను గుర్తు చేసే ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేశాయి.ఈ సందర్భంగా చైర్మన్ బిట్ల. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందన్నారు. రాజ్యాంగ విలువలను విద్యార్థులు తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తనతో విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.డైరెక్టర్ బిట్ల శైలజా రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు దేశభక్తి భావన కూడా అవసరమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఎన్ సరోజ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణమంతా దేశభక్తి నినాదాలతో మార్మోగి వేడుకలు సాఫీగా ముగిశాయి.








# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## నాగోల్ డివిజన్ వ్యాప్తంగా జాతీయ పతాక ఆవిష్కరణ







నాగోల్, 26, జనవరి (నగర నిజం) :నాగోల్ డివిజన్ వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. వివిధ కాలనీలు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలకు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు.జెండా ఎగరేసిన ప్రతి క్షణం ప్రజల హృదయాల్లో దేశభక్తి మరింత ఉరకలేసింది. దేశభక్తి నినాదాలతో కాలనీలు మార్మోగాయి.ఈ సందర్భంగా నాగోల్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం, నాగోల్ చెరువు, బండ్లగూడ ప్రభుత్వ పాఠశాల, నాగోల్ గ్రామం, వెంకటరమణ కాలనీ, జనప్రియ కాలనీ, రాక్ టౌన్ కాలనీ, సహదేవ్ సింగ్ నగర్ తదితర ప్రాంతాల్లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రజల ఉత్సాహం స్పష్టంగా కనిపించిందని, స్వేచ్ఛా విలువలు, ఐక్యత ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ యువతలో దేశభక్తి భావన మరింత బలపడాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మువ్వన్నెల జెండా నీడన దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, డివిజన్ అధ్యక్షుడు పంగ శ్రీకాంత్, భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడు వినోద్ యాదవ్, పార్టీ నాయకులు పద్మ రెడ్డి, వస్పరి మల్లేష్, సిద్ధల ఐలయ్య, పాల్వాయి సంజీవరెడ్డి, డప్పు రాజు, రావుల శ్రీనివాస్, పంగ శ్యామ్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, విజయ్ శంకర్, రాము గౌడ్, సంతోష్, శివ కుమార్, గోపాల్ శర్మ, మునిందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




హయత్ నగర్, 26, జనవరి (నగర నిజం) :హయత్ నగర్ కోర్టు ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించి దేశభక్తి భావాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో న్యాయమూర్తులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశానికి దిశానిర్దేశం చేసే మహాగ్రంథమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, హక్కులు కర్తవ్యాలను సమానంగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయం అందరికీ సమానంగా అందేలా కృషి చేయడం తమ బాధ్యతగా పేర్కొన్నారు. దేశ స్వేచ్ఛ కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకొని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా ముగిసింది.

# భాష్యం బ్లూమ్స్ పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





హయత్‌నగర్,సామనగర్, 26, జనవరి (నగర నిజం) : సామనగర్ లోని భాష్యం బ్లూమ్స్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పాఠశాల చైర్మన్ భాష్యం రామకృష్ణ, ముఖ్య కార్యనిర్వాహక అధికారి చైతన్య డి అర్చన, ప్రిన్సిపాల్ శిరీష హాజరయ్యారు. కార్యక్రమ ప్రారంభంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగాలు, రాజ్యాంగ ప్రాముఖ్యతపై విద్యార్థులు చేసిన ప్రసంగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తోందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, బాధ్యత భావన అలవర్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ శిరీష మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం దేశ పౌరుల హక్కులు, కర్తవ్యాలను గుర్తు చేసే ముఖ్యమైన రోజు అని చెప్పారు. విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించడమే లక్ష్యంగా పాఠశాల విద్యా విధానం కొనసాగుతోందని వివరించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






# హయత్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




హయత్ నగర్, 26, జనవరి (నగర నిజం) :హయత్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం ముఖ్య కార్యదర్శి, నిర్వహణాధికారి డి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం క్రమబద్ధంగా సాగింది. గణతంత్ర దినోత్సవ సందర్భంగా సంఘం ప్రధాన కార్యనిర్వాహక అధికారి డి మల్లికార్జున్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, బాధ్యతలు కల్పించిందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులకు రుణాలు, ఇతర సహాయ సేవలు సమర్థంగా అందించేందుకు సంఘం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. సహకార వ్యవస్థను బలోపేతం చేయాలంటే సభ్యుల భాగస్వామ్యం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, ఎంఈఓ శ్రీనివాసులు, డీఈ ఇంద్రసేనారెడ్డి, రైతులు, సంఘం సిబ్బంది, స్థానికులు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో కార్యక్రమం ఉత్సవ వాతావరణంలో ముగిసింది.




# శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్‌లో 77వ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



హయత్ నగర్,సామ నగర్ చౌరస్తా, 26, జనవరి (నగర నిజం) :
హయత్ నగర్ సామ నగర్ చౌరస్తాలోని శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, అబ్దుల్లాపూర్ మెట్ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్, ప్రిన్సిపాల్ స్వాతి, ఉపాధ్యాయులు ప్రియాంక, సునీత, స్వాతి తదితరులు పాల్గొని వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.వేడుకల ప్రారంభంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాల ద్వారా గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. రాజ్యాంగ విలువలు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిబింబించే కార్యక్రమాలు ప్రత్యేక



ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని సూచించారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించడంలో విద్యా సంస్థల పాత్ర కీలకమని తెలిపారు. ప్రిన్సిపాల్ స్వాతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలను అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థుల్లో దేశంపై గౌరవం పెంచడంలో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా వేడుకలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.



